సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర ఎన్నికల పరిశీలకుడు రాకేశ్‌కుమార్

అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల ఖర్చుల వివరాలను అందజేయాలి

- కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకుడు రాకేశ్‌కుమార్

భువనగిరి అర్బన్, డిసెంబర్ 29 : అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ఖర్చుల వివరాలను అందజేయాలని కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకుడు రాకేశ్ కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్‌రావు, జిల్లా సహకార అధికారి, జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారి ఎన్.శ్రీనివాసరావుతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అభ్యర్థులు నామినేషన్ వేసిన తేదీ నుంచి ఫలితాలు వెలువడిన తేదీ వరకు అయిన ఖర్చులను 30 రోజుల్లో కేంద్ర ఎన్నికల కమిషన్‌కు సమర్పించాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థులు తమ ఫైనల్ ఖర్చుల వివరాలను అందజేయాలని సూచించారు. సమావేశంలో భువనగిరి నియోజకవర్గ అసిస్టెంట్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ వెంకట్‌రెడ్డి, ఆలేరు నియోజకవర్గ అసిస్టెంట్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ క్రాంతి పాల్గొన్నారు.

సిరిపురంలో సీసీ రోడ్డుపనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, డిసెంబర్ 29 : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ సమస్యలు పరిష్కరించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు ఒత్తిడిలకు లోను కాకుండా బాధ్యతయుతంగా పనిచేయాలన్నారు. చిట్యాల– భువనగిరి, రామన్నపేట– అమ్మనబోలు రోడ్డు విస్తరణకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. మండల పరిషత్ నిధులు, తీర్మాణాలపై విచారణ చేపడుతామన్నారు. నిధులు అందని ఎంపీటీసీలకు తన మొదటి నిధుల నుంచి రూ.5లక్షల చొప్పున అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్‌మోహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, తాసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు గొరిగే నర్సింహ, ఎండీ రేహాన్, వనం హర్షిని, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, వేమవరపు సుధీర్‌బాబు, దోమల సతీశ్, గాదె పారిజాత, మడూరి జ్యోతి, పూసబాలమణి, బడుగు రమేశ్, ఏనుగు పుష్ప, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, సర్పంచులు గోదాసు శిరీష, అప్పం లక్ష్మీనర్సు, ఉప్పు ప్రకాష్, యాదాసు కవిత, కడమంచి సంధ్య, ముత్యాల సుజాత, యాదిరెడ్డి, సోమయ్య పాల్గొన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని సిరిపురంలో నిర్వహించిన ప్రజా పాలనలో దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం 5లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీరోడ్డుపనులను, 4లక్షల 73వేల రూపాయలతో నిర్మించనున్న డ్రైనేజి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

అధ్యక్షుడు వెంకటేశ్‌ను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

ఒగ్గు కళాకారుల సంఘం మండల కమిటీ

బీబీనగర్, డిసెంబర్ 29 : ఒగ్గు కళాకారుల సంఘం మండల కమిటీని జిల్లా అధ్యక్షుడు కౌడె అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా కౌడె అశోక్, అధ్యక్షుడిగా సోము వెంకటేశ్, ఉపాధ్యక్షుడిగా బింగి పాండు, కార్యదర్శిగా పాలమోని భరత్, సలహాదారులుగా చినాలి మహేశ్, ప్రచార కార్యదర్శిగా దవాడి రమేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి
- కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

వలిగొండ, డిసెంబర్ 29 : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని టేకులసోమారంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా మండలంలోని లోతుకుంట, ముద్దాపురం, లింగరాజ్‌పల్లి, పహిల్వాన్‌పూర్‌లో గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ వాకిటి పద్మాఅనంతరెడ్డి, మండల ప్రత్యేకాధికారి శేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ గీతారెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, విద్యుత్ ఏఈ మచ్చేందర్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వలిగొండ : టేకులసోమారంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భూదాన్‌పోచంపల్లి : శివారెడ్డిగూడెంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

దరఖాస్తులు నింపలేని వారి కోసం హెల్ప్ డెస్క్

- అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

భూదాన్‌పోచంపల్లి : రాష్ట్ర ప్రభుత్వం అందజేయనున్న ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తులను నింపలేని వారి కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని శివారెడ్డిగూడెంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని దరఖాస్తులను పరిశీలించారు. ఎవరైనా జనవరి 6 వరకు కూడా దరఖాస్తులు ఇవ్వలేకపోతే సంబంధిత తాసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఇవ్వవచ్చని తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ వీరాబాయి, సర్పంచ్ పీసర్ల మంజులామహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీ బొక్క అమృతాధర్మారెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

భువనగిరి అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా పాలన కార్యాక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణం, మండలంలో దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుంది. పట్టణంలో 3, 7, 10వ వార్డుల్లో, మండలంలో చందుపట్ల, వీరవెల్లి, ముస్త్యాలపల్లిలో కార్యాక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, తాసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీడీఓ నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి, కౌన్సిలర్లు దిడ్డి కాడి భగత్, ప్రమోద్‌కుమార్, సర్పంచులు పాల్గొన్నారు.

బీబీనగర్ : మండల కేంద్రంలో ఎంఏఓ శ్రీనివాసులు, ఏపీఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో 11 కౌంటర్లను ఏర్పాటు చేసి దరకాస్తులను స్వీకరించారు. అదే విధంగా మండలంలోని బ్రాహ్మణపల్లి, లక్ష్మీదేవిగూడెంలో తాసీల్దార్ శ్రీధర్ ఆధ్వర్యంలో, జియాపల్లి, జియాపల్లి తండాల్లో ఎంపీడీఓ శ్రీవాణి ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణితాపింగళ్‌రెడ్డి, సర్పంచులు మల్లగారి భాగ్య లక్ష్మీశ్రీనివాస్, సురకంటి సత్తిరెడ్డి, ధర్మ బస్వారెడ్డి, వరిగంటి కుమార్, ధరావత్ మంగమ్మ, ఎంపీటీసీ గోలి నరేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ దస్తగిరి, నాయకులు బెండె ప్రవీణ్, పంజాల పెంటెయ్య, వేణు, రఘు, నరేశ్, రవి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీపరిధిలోని 4, 5, 6, 15 వార్డుల్లో దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఆర్డీఓ జగన్నాథరావు, ఏసీపీ మొగులయ్య, మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, సీఐ దేవేందర్, కౌన్సిలర్లు అంతటి విజయలక్ష్మి, పోలోజు వనజ, అలె నాగరాజు, ఉబ్బు వరమ్మ పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : పట్టణంలోని 7వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలనలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి

చౌటుప్పల్ : తంగడపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు

బీబీనగర్ : దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

సఖి కేంద్రం పరిశీలన

భువనగిరి అర్బన్, డిసెంబర్ 29 : పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గల సఖి కేంద్రాన్ని డీసీపీ రాజేశ్‌చంద్ర శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సెంటర్‌కు వచ్చే కేసుల వివరాలు, పరిష్కరించబడిన కేసుల వివరాలు తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులున్న పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శాఖపరమైన సహాయసహకారాలు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ప్రమీళ, లావణ్య పాల్గొన్నారు.

సఖి కేంద్రాన్ని పరిశీలించి సంబంధిత వివరాలు తెలుసుకుంటున్న డీసీపీ రాజేశ్‌చంద్ర

ఎన్నికల హామీలను అమలుచేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

యాదగిరిగుట్ట, డిసెంబర్ 29 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలకు దరఖాస్తులు సక్రమంగా అందజేయడం లేదని ఆరోపించారు. బస్వాపూర్ జలాశయం నిర్మాణంలో భూమి కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. యాదగిరికొండపైకి ఆటోలను అనుమతించాలన్నారు. కొండపై స్థానికులకే ఉద్యోగవకాశాలు కల్పించాలని కోరారు. ఎస్‌కే లతీఫ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు నర్సింహులు, జిల్లా కమిటీ సభ్యులు పోశెట్టి, నాయకులు భాస్కర్ రెడ్డి, పెంటారెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

రైతు బంధు నగదును అందజేయాలి

భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 29 : పెట్టుబడి సాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బంధు నగదును వెంటనే రైతు అకౌంట్లలో జమ చేయాలని సీపీఎం సీనియర్ నాయకుడు గూడూరు అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు ఇప్పటికే నాట్లు వేసుకున్నారని, ప్రభుత్వం నుంచి సాయం అందలేదని ఆందోళన చెందుతున్నారన్నారు. సమావేశంలో నాయకులు కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు పాల్గొన్నారు.

మల్కాపురం మాజీ సర్పంచ్ మృతి

తుర్కపల్లి, డిసెంబర్ 29 : మండలంలోని మల్కాపురం మాజీ సర్పంచ్ గొనె ప్రకాశ్(65) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ గ్రామానికి చేరుకొని మృతదేహం వద్ద నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.